# అసలు కథా! ఆకలి కథా!?



బ్లాక్ మార్కెట్‌లో భళ్లున తెల్లవారింది. సాంబయ్య సారాదుకాణం. తలుపు తెరచి, కళ్లుతెరచి, హుషారుగా ఈలవేసి. "హాయ్ హాయ్" అని ఆనందంతో అరిచింది.

ఎక్కడో ఊరికి మధ్యమున్న ఏ పాతబడ్డ పెంకుటింటి భవంతిలో, మూడు నిర్భాగ్యజీవాలు "ఆకలి ఆకలి" అని ఆక్రోశిస్తున్నాయి.

... ... ... ... ...

... ... ... ... ...


"అమ్మా ఆకలే" అన్నాడు ఆరేళ్ళ చిట్టిరాజు అమ్మ వొళ్ళో తలదూర్చి

"స్టోరులో బియ్యం లేవుట అమ్మా-" వొస్తే

**కప్పగంతుల మల్లికార్జునరావు**

సంచీతో అప్పుడే వెనక్కి వచ్చిన పదహారేళ్ళ పద్మ నిరాశగా అంది.

పక్కింటి మూడంతస్తుల మేడలో పెళ్ళి బాజాలు మోగుతున్నాయి. బియ్యం వచ్చినరోజు (ఆరోజు అరుదేగా!) రేషన్ షాపువద్ద "క్యూ" లాగా, కారులు ఒకదాని వెనక ఒకటి వచ్చి కాంపౌండ్‌లో కొలువు తీరుతున్నాయి. రంగు రంగుల దీపపు తోరణాలతో అలంకరించిన



పిల్లలకోసం జర్మనీలో క్రిస్మస్ సందర్భంలో ప్రదర్శించిన నాటికలో దృశ్యం

## అసలు కథా! ఆకలి కథా!?

హోటల్లో పెద్దఎత్తున "డిన్నర్" ఏర్పాట్లు జరుగుతున్నాయి.

"పోనీలేమ్మా ఏం చేసాం! ఈపూటకెలాగో కాలం గడుపుదాం" కూతుర్ని వూరడిస్తున్నట్లు అంది తల్లి. కాని ఆమెకూ తెల్సు. తెల్లవారినా బియ్యం దొరకవని. తిండిలేదని! యిలాంటి "యీపూటలూ" "కాలం గడపటాలూ" ఇప్పటికెన్నో జరిగాయి.

అలా వినిపించి పద్మ వాకిట్లోకి చూసింది. అతడే. అతడే. రేషన్ షాపువద్ద నుంచి తనని వెన్నంటి వస్తున్న అతగాడే సైకిలుమీద కూర్చొని, కాలు ఫుట్‌పాత్‌కు ఆనించి, సిగరెట్టు పొగ విలాసంగా వొదులుతూ, ఆకలిగా తన వంకే చూస్తున్నాడు.

పద్మ తనవైపు చూశాగానే సుతారంగా కన్నుగీటాడతను! దభీమని తలుపు మూసింది పద్మ!

"అమ్మా అన్నమే."

వాకిట్లో దగ్గు. ఆ వెంటనే తలుపు తట్టిన చప్పుడు.

కమలమ్మ పమిటకొంగుసర్దుకొని, మొహంలో లేని ఆనందం తెచ్చుకొని, తలుపు తీయటానికి బయలుదేరింది. చిటిబాబు, తండ్రి వచ్చాడన్న సంతోషంతో. ఆకలిని తాత్కాలికంగా మర్చిపోయి ఆశను కడుపులో నింపుకున్నాడు.

పురుషోత్తమరావు లోపలికి వస్తూనే "అబ్బాయి వద్దనుంచి డబ్బు వచ్చిందా?" అని ప్రశ్నించాడు. లేదన్నట్లు తలూపిందామె.

"ఉత్తరం."

"లేదు."

పురుషోత్తమరావు మొహంలో కోపం, చిరాకు, అసహనం, బాధ ఒకదానివెంట ఒకటి తిరిగాయి. ఒక్కక్షణం ఏదో ఆలోచించి, తల పంకించి. "సరే. ఆకలిగా వుంది, భోజనం పెట్టు త్వరగా." అన్నాడు.

కమలమ్మ గుండెలో రాయిపడింది. మూడు రోజుల తర్వాత యివాళ వచ్చాడు భర్త. వచ్చి ఆకలిగా అన్నం పెట్టమని అడుగుతున్నాడు. కాని... కాని... తను... ఆమె యింక ఆలోచించలేక పోయింది.

"నాన్నా. నాకూ ఆకలేస్తోంది నాన్నా. అమ్మ అన్నం పెట్టటం లేదు." చిట్టిబాబు తండ్రి వాడిలోకి, వెళ్ళి అన్నాడు. కొడుకును ఆప్యాయంగా దగ్గిరికి తీసుకొని. కమలమ్మ వంక చూచి "ఊ" అన్నాడు. కోపం. చిరాకు. ఎక్కువైనప్పుడు "ఊ" అన్న ఆ వొక్కపదం ద్వారా అజ్ఞాపించటం ఆయనకలవాటని ఆమెకు తెల్సు.

అయినా కమలమ్మ కదలలేదు. కన్నీళ్ళు లాడుతున్న అభిసరుముందు. తల వంచుకొని, చేతులు కట్టుకొని పిల్లబడ్డ గుమస్తాలా నిల్చుంది అలాగే. అన్నం పెట్టలేని తన అశక్తతను నోరుతెర్చి చెప్పలేదు తను. తన పరిస్థితిని వూహించలేరా యన!

"ఊ" పురుషోత్తమరావు గంభీరంగా నిల్చొనుస్తూ నాలుగు అడుగులు వాకిలివైపు వునడిచాడు. దాని అర్థం ఆ యింట్లో అందరికీ తెల్సు. అలా వెళ్ళినరోజు నేరుగా భర్త ఎక్కడికెళ్తాడో కమలమ్మకు బాగా అనుభవం!

"నాన్నగారూ" పద్మ తలవంచుకొనే పిల్చింది. ఒక్కక్షణం నిశ్శబ్దం "యింట్లో బియ్యం లేవు నాన్నగారూ."

ఆయన వెనక్కి తీవిగా తిరిగి, గంభీరంగా అందరి మొహాల్లోకి చూచాడు.

"మూడురోజులయింది అమ్మ భోజనం చేసి. తమ్ముడికి నిన్నటి నుంచి తిండిలేదు."


పద్మవంక ఆర్ద్ర నయనాలతో చూశాడాయన. ఆ చూపులోని ప్రశ్నను పద్మ గుర్తింతగలిగింది

"మనకు వెలకిచ్చే రేషన వారం రోజులు కూడా సరిపోదు నాన్నగారూ. రేషనీ తగ్గించారు"

తను ఎంత పొరపాటు చేసిందీ ఆయనకి గుర్తు వొచ్చింది.

అనాడు ఆ వూళ్ళో రేషన్ కొత్తగా ప్రవేశపెట్టున్న సమయంలో. ఎవరో వ్యక్తి తన యింటికి వచ్చాడు. వచ్చిన వ్యక్తి రేషనుకు సంబంధించిన వుద్యోగి అని తనకు తెల్సు. "రేషన్ మనిషి" యింట్లో వుండేవాళ్ళ సంఖ్యా వివరాలు అడిగాడు.

పురుషోత్తమరావు వొక్కక్షణం ఆలోచించాడు. పక్క యిళ్ళల్లో వాళ్ళు, తనకు తెలిసిన వాళ్ళు చాలామందికూడా. యిద్దరికి పదిమంది చొప్పున వ్రాయించుకున్నారు. ముందు ముందు యిచ్చే రేషన్ (నిత్యం అంటారా!) ఆవేళ వ్రాయించుకొన్న తలలమీదే అధారపడి వుంటుంది. నిజం చెప్తే పిల్చే పుట్టని రోజులు. మరి యీ కంట్రోలు కాలంలో సత్యసంధునికి బియ్యంకూడా చిక్కుతాయా!!



మంగళగిరి పానకాలస్వామి ఆలయ ఉత్తుంగ శిఖరాలు
ఫోటో: ఆర్. ఎస్. కె. రావు, నాగపూరు

తనూ అలా వ్రాయించుకోవాలి. కాని అది అధర్మం. అసత్యం. అన్యాయం గతంలో ఆయన దర్జాని, ఔదార్యాన్ని, హోదాని తనలో నింపుకోవాలి. ఆయన అంతరాత్మ "తప్పు" అన్నట్లు ముక్కుమీద వేలేసుకొని అతని కళ్ళ ముందు నిల్చింది.

అంతే ఆయన నిజం చెప్పేడు. ఫలితంగా నెలకి చేసే రేషన్ వారం రోజుల్లోనే అయిపోయేది. కొత్తల్లో, ఎక్కువ వ్రాయించుకొన్న "ఆ అన్నము. ఈ అమ్మను" అడిగి వాళ్ళకెక్కువైన రేషన్ తెచ్చుకొనేది కమలమ్మ. కానీ, కొన్నాళ్ళకు రేషన్ "కట్" చేశారు. రాను రాను ఆ "కట్" వికృతరూపం దాల్చింది. అసత్యం చెప్పి ఎక్కువ వ్రాయించుకున్న వాళ్ళకే. నెల రేషన్ బొటాబొటీగా సరిపోవడంతో వాళ్ళు సత్యవాదులయ్యారు. నిజాయితీగా వ్రాయించుకున్న వారంతా పనికిమాలిన చవటలు. తెలివితక్కువ వాళ్ళు అయ్యారు.

ఛీ... ఛీ... ఏం రోజులు? కాలం ఎంత మారింది? అని చిరాకుపడ్డాడాయన మనసులో.

ఆయన ఆలోచనలను కనిపెట్టినట్లుంది పద్మ. దానికితోడు యింట్లో డబ్బులేదు ఎక్కడైనా (అంటే బాక్ అనే అనుకోవాలి) తెద్దామంటే."

పురుషోత్తమరావు జేబులు తడుముకొన్నాడు. ఆరు రూపాయి చిల్లర చేతులకు తగిలింది. పైకి తీశాడు? ఆ డబ్బులతో అర్ధకిలో బియ్యంకూడా రావు బ్లాకులో? విలువలేని ఆ నాణాలను చూచి ఆయనలోని దర్జా పరిహాసంగా నవ్వింది.

ఏం చేయాలి? ఎలా బియ్యం సంపాదించటం?

తండ్రి ఆలోచనను పసిగట్టిన పద్మ తిరిగి అంది? "నా దగ్గర అయిదు రూపాయలున్నాయి నాన్నగారూ. నాకు తెలిసిన స్నేహితురాలి దగ్గర యింతక్రితమే అప్పుతీసుకున్నాను. అవిపెట్టి బియ్యం తీసుకొస్తే ఈపూట ఎలాగో గడుస్తుంది. ఆయన చేతుల్లోకి వెళ్ళాయి ఆ అయిదు కాగితాలు. ఆయన కాళ్ళు వాకిటివేపు దారితీశాయి.

"నాన్నా అని నీరసంగా పిల్చిన కొడుకుతో వెంటనే వస్తానబాబూ. బియ్యం తీసుకువస్తానని చెప్పి ఆయన వేగంగా వాకిట్లోకి నడిచాడు.

అతను వాకిట్లోకి వచ్చిన విధానం చూచి సైకిలు మీద యువకుడు. భయపడి. పెడల్‌ను బలంగా తొక్కాడు.

ఆయన వాకిట్లోకి వచ్చి రిక్షాను పిలిచాడు. దర్జాగా అందులో ఎక్కికూర్చొని పోనీయ్ అన్నాడు ఠీవిగా?

• • •

ఒకప్పుడు యిరవై అగ్రహారాలకు జమీందారు పురుషోత్తమరావు. పుట్టింది శ్రోత్రియ కుటుంబంలో. ఎప్పుడో ఎన్నో తరాల వెనుక ఆ వంశంలోని ఎవరి పాండిత్యానికో మెచ్చి. ఆ అగ్రహారాలను అప్పటిరాజుగారు దానం చేశారుట దానం: జమిందారీ తెచ్చిన దర్జావల్ల, ఆవంశంలోని వారు పాండిత్యాన్ని వదులుకొన్నారు. క్రమంగా జమీందారీ ఫాయాను అలవర్చుకొన్నారు. అయినా పండితులను సత్కరించటం, వేదసభలు జరిపించి వారిని సన్మానించటం: ఆ వంశంలోని వారంతా చేస్తూనే వచ్చారు.

పురుషోత్తమరావు శృంగార పురుషుడు. చేతులకి ఎముక లేనట్లు దానం చేసేవాడు.. తన ఆనందం యితరుల ఆనందం, రెంటికీ విలువ నిచ్చేవాడాయన. ఆనందం కోసం గుర్రపు పందాలకు. దర్జాకోసం. దొరల పార్టీలకు, సుఖం కోసం విలాస స్త్రీలకు మద్రాసులో ఆయన ఎంత ఖర్చుపెట్టేడో లెక్కలేదు. అయితే తన వూళ్ళో వేద సభలకు, కరువుకాలంలో పేదలకు అంతా ఖర్చుపెట్టాడు. అందుకే శృంగార పురుషుడు. రసికుడు అన్న విశేషణాలతోపాటుగా ధర్మబుద్ధి కలవాడు. దయామయి అనికూడా పేరు సంపాదించుకొన్నాడు,

అంత పేరుగల పురుషోత్తమరావుకు వొకటే మచ్చ! అది. ఆ వూళ్ళోని కుమ్మరి కమలమ్మతో ఆయనకుగల సంబంధం. చిన్నతనంలో తన ఇంట్లో ఆమెతో ప్రారంభమైన సంబంధం వయసుతోపాటు పెరిగి అనుబంధమై నిల్చిపోయింది. మద్రాసులో దొరసానుల్తో తిరగటం సహించిన ఆ వూరి ప్రజలు కుమ్మరి పిల్లతో సంబంధాన్ని వోర్చుకోలేకపోయారు. అయితేనేం? నోరు తెర్చి అనటానికిగాని, వేలెత్తి చూపటానికిగాని ధైర్యం లేకపోయిందెవరికీ.

నిజానికి . కుమ్మరి కుటుంబంలో పుట్టిందన్న మాటేకాని, కమలమ్మ నిర్మలంగావుండేది. మనిషి ఎంత నిర్మలమో, మనసు అంతకన్నా నిర్మలం?

తను కూతురు జమీందారుగారితో సంబంధం పెట్టుకోటం కమలమ్మ తలిదండ్రులకూడా ఇష్టం లేదు. ఆయనతో సంబంధం శాశ్వతం గాదన్నారు. పెళ్లి చేసుకోమన్నారు. "నేను ఆయనా ఏనాడో పెళ్ళి చేసుకొన్నాం మనసులో. ఒకవేళ ఆ సంబంధాన్ని ఆయన తెంపుకొన్నా, నేనేనాటికి తెంపుకోను" అందామె.

కానీ పురుషోత్తమరావు ఆమెతో సంబంధాన్ని తెంపుకోలేదు బిడ్డ పుటడంతో ఆ సంబంధం బలమైంది. ఊళ్ళో అందరూ ఆమెను వాలిక కొక రకంగా అనుకొంటున్నారని తెల్సుకొని. దగ్గరున్న పట్నంలో అమెకో మంచి ఇల్లు ఏర్పాటు చేసి అందులో వుంచాడు.

కొడుకును మైనర్‌గానే వదలి ఆయన భార్య కన్నుమూసింది,

కాలం ఆయన ధనాన్ని కడుపులో దాచుకొంది. అప్పును పెంచింది. చుట్టూ తిరిగినవారు ఎదురుపడితే మొహం తప్పించుకొనిపోతున్నారు. ఎదుట నిలబడి మాట్లాడనివారు.కూడా. తలెత్తి ఆయన మొహంలోకి చూస్తూ మాట్లాడగలుగుతున్నారు. బంధువులంతా వెలివేశారు . మైల పడిన మనిషని

తండ్రి చేసింది తప్పో, ఒప్పో. ఆయన పట్ల సానుభూతి చూపించటానికి మిగిలిందొక్క కొడుకే. కమలమ్మ అంత సాహసం చేయలేదు.

కొడుకు పేరు విద్యాపతి. అయితే అతను అంత ఎక్కువగా చదువుకోలేదు. తండ్రి తన దర్జాలో, హోదాలో తన కొడుకు చదువు విషయం పట్టించుకోలేదు కొడుకు తనకు చదువంత అవసరంగా భావించలేదు. అయితే తండ్రిలాగానే విద్యాపతి కూడా మంచిమనసు కలవాడు.

## అసలుకథా! ఆకలి కథా!?

అల్లుడి పతనాన్ని చూసి. విద్యాపతి తాత గారు. మనుమడిని తనవద్ద వుంచుకొందా మను కొన్నాడు. ఆయన ఓ పిల్ల జమీందారు. కానీ విద్యాపతి అందు కంగీకరించలేదు.

ఇంకా కొన్నాళ్ళకు పురుషోత్తమరావు వైభవ జ్యోతి పూర్తిగా ఆరిపోయింది. అయితే ఆయన లోని హుందా. దర్జామాత్రం కొడిగట్టిన దీపంలా వెలుగుతూనే వున్నాయి. మద్రాసులో బంగళా చేయి మారింది. విలువైన వస్తువులన్నీ యిళ్లు మారేయి. చివరికాయనకి మిగిలింది - ఆ పల్లెటూళ్ళో పాతబడ్డున్న అంకంత యిల్లూ - తిమింగిలంలా కబళించటానికి వస్తున్న వయస్సు - కొడుకు. ఆ కొడుకూ కొన్నాళ్ళకు రెక్కలు విదిలించుకొని ఎగిరిపోయాడు - బ్రతుక్కోసం దూర తీరాలకు! కమలమ్మ కాపురం బస్తీలోనే!

ఒంటరిగా రిక్త హస్తాలతో మిగిలిపోయాడాయన. ఒకప్పుడు తనను స్తోత్రపాఠాలతో ముంచెత్తిన మనుష్యులే. తనను దూషిస్తుంటే - తన సానుభూతి కోసం తపించిపోయిన వ్యక్తులే. తనపట్ల నిర్లక్ష్యాన్ని ప్రకటిస్తుంటే - గడచిన జ్ఞాపకాలు. ప్రతి అంగుళంలో ప్రతి క్షణం. ప్రతిబింబంలా కనిపిస్తుంటే. ఆ ఊళ్లో అట్టే కాలం వుండలేకపోయాడాయన. కాని ఎక్కడికి కెళ్ళటం? ఎలా వెళ్ళటం?

కమలే ఈ ప్రశ్నలకు పరిష్కారాన్నిచ్చింది.

ఒకనాటి రాత్రి —

అప్పటిదాకా గత స్మృతులను మననం చేసుకొంటూ దాబామీద గడిపి క్రిందకి దిగివచ్చాడు. ఒకప్పుడు వొక్కొక్కగదికి వొక్కొక్క పెట్రొమాక్స్ లైటు చొప్పున వెలిగిన ఆ యింట్లో. నేడే వొక్క హరికేన్ లాంతరు యింటి మొత్తానికిగుడ్డి వెలుగునిస్తోంది. ఆ సమయంలో అన్నంవండుకోటానికి ఆయనకు బుద్ధి పుట్టలేదు.

తలుపు వేద్దామనుకుంటోన్న ఆయనకు. గేటు తీసుకొని ఎవరో లోపలికి రావటం కనిపించింది. దగ్గరికొచ్చాక గుర్తుపట్టే. కమల!

కమలకు ఆయనకు అన్నేళ్ళ సంబంధం వున్నా. సంబంధం కలిసేక ఆమె ఆ యింటి గుమ్మం వొక్కనాడూ ఎక్కి ఎరగదు.

"పిల్లలు బాగున్నారా?"

"అంతా బాగున్నారు."

ప్రసంగం అంతటితో ఆగిపోయింది.

"మీరిక్కడ వొంటరిగా బాధపడుతుంటే. నేనక్కడ సుఖిస్తూ కూర్చోలేను. మిమ్మల్ని వెంట రమ్మని ప్రార్థించటానికి వచ్చాను." ఆ రాత్రి ఆమె అభ్యర్థించిందాయనను.

ఆమె కోరిక ఆయన కాశ్చర్యాన్నే కలిగించింది. ఇన్నేళ్ళ సంబంధంలో ఆమె చేతిమీదుగ భోజనం వొక్కసారి కూడా చేయలేదాయన. అటువంటి తను యివాళ వెళ్ళి ఆమె యింట్లో వుండటమా! ... కమల కూడా అపహాస్యం చేస్తున్నట్లనిపించిందాయన కొక్కక్షణం!

"నావంట భుజించాల్సిన అవసరం లేదు. స్వయంగా మీరే చేసుకోండి. కానీ పక్కనుండి మీ సేవచేసే భాగ్యం కలిగించండి."

ఆ రాత్రల్లా ఆయన తీవ్రంగా ఆలోచించేడు మరునాటిరోజు సాయంత్రం ఆవూరు విడిచివెళ్ళేడు.

మొదట్లో స్వయంపాకం చేసుకొన్నా కొన్నాళ్లకు కమలచేతి భోజనం చేయసాగేడు. తనగతం దర్జా అయిన ఆ జీవితం. ఆయనకు అనుక్షణం గుర్తుకు వచ్చేవి. యిప్పటి తన నికృష్ట స్థితిని చూచి అంతా నవ్వుతున్నట్లు బాధపడేవాడాయన. ఈ బాధను మర్చిపోవటానికి "మందు" అలవాటయింది. ఆ వ్యసనం ఆయనచేత మిగిలివున్న పల్లెటూళ్లో భవంతిని అమ్మించింది. కమల సొమ్ము. డబ్బు అన్నీ ఆ "మందు" రూపంలో ఆయన హరాయించుకున్నాడు. కమల యిల్లొక్కటే మిగిలిపోయింది.

పెద్దకొడుకు ఆమాకి తెలియదుకాని ప్రతినెల రెండు వందలు కమల పేరిట అతనినుంచి డబ్బు వస్తుంది. అదే వారికి జీవనాధారం.

"ఎక్కడ ఆపమంటారు బాబూ?" రిక్షావాడి ప్రశ్న. పురుషోత్తమరావు ఆలోచనాధారాన్ని త్రెంచివేసింది.

ఎండాకాలం కంట్రోలు పెట్టేసరికి ఆహార పదార్థాల సరఫరా ఆగిపోయినట్టుగా. చీకటి పడేసరికి గాలి బిగించేసింది.

పెద్దబజారు పెద్దదీపాలతో వెలుగుతోంది. ఓ షాపులో ఫానుగాలి ననుభవిస్తూ నవ్వుతున్నాడో షాహుకారు. తెలుపు కాంగ్రెస్ కాని గుమాస్తాలా నిదానంగా. ఆతృతగా బజారువెంట పోతున్న సాధారణ మనిషి అసమర్థపు బ్రతుకును చూచి నవ్వుతున్నట్లుంది - ఆ నవ్వు.

పురుషోత్తమరావు రిక్షా దిగేడు. కొట్లోకి వెళ్ళేడు.

"ఏం కావాలి?"

"బియ్యం -" నవ్వుతున్న ఆ షాహుకారు మొహం నిమిషంలో నివ్వెరబోయింది.

"ఇస్తారా?"

షాహుకారు వో నిమిషం ఆలోచించాడు. ఎదుట వున్న వ్యక్తి ప్రభుత్వ గూఢచారిగా అతనికి కన్పించలేదు. కాగా లౌక్యంతెలిసిన బ్రతకటం చేతకాని వో నిర్భాగ్యుడుగా కనిపించాడు. ఇటువంటి వాళ్ళే అతనికి లోకువ.

"మీరెవరో నాతో పరాచకాలాడుతున్నారే. బియ్యం ఎక్కడ చిక్కుతున్నాయి?"

"బ్లాకులో కూడా చిక్కటం లేదా?"

షాహుకారుకు కోపం వచ్చింది. కాని దాన్ని ప్రకటించలేదు పైకి.

"నాకు అర్జంటుగా బియ్యం కావాలి. కుర్రాడు ఆకలితో అల్లాడిపోతున్నాడు యింటి దగ్గర."

"అల్లాగా పాపం." బోలెడంత సానుభూతి చూపించాడు షాహుకారు. తాపీగా "నాకు తెల్సిన వో పెద్దమనిషి దగ్గర వున్నాయేమో కనుక్కుంటా నసుకోండి. కాని అక్కడ ధర జాస్తేనని ఆలోచిస్తున్నాను. కిలో రెండున్నర తక్కువియ్యడతను."

"రెండున్నరా?"

"పైను బియ్యమైతే మూడు."

పురుషోత్తమరావుకు తల తిరిగినట్లయింది. ఆయనెన్నడూ బజారుకెళ్లి బేరాలాడి వస్తువులు కొన్నవాడు కాడు. కిలో ఎనభై పైసలనిచెప్పగా విన్నాడు. కాని బ్లాక్ మార్కెట్టంటే ఇంత దారుణంగా వుంటుందనుకోలేదు.


# శుభవార్త

డాక్టర్లకు సాధ్యంగాక వదలివేయబడిన అన్ని వ్యాధులకు చికిత్స చేయబడును

మధుమేహము, రక్తపుపోటు, కుష్టు, బొల్లి, కేన్సర్, క్షయ, సంతానము లేనివారు గూడా శ్రీ యోగిగారి చికిత్సవలన సంపూర్ణ ఫలమును బడయగలరు.

కావలసిన వారికి కాయకల్ప చికిత్స చేయబడును ఈ చికిత్స వలన దేహములో వున్న వ్యాధులు తొలిగిపోవుటయేగాక నూతన యవ్వనము కలుగును. వివరములు కోరువారు పోస్టు ఖర్చులకు ఒక రూపాయి పంపవలెను.

శ్రీ యోగాశ్రమము

పి. ఓ. పెదవాల్తేరు. విశాఖపట్నం


"ఏమయ్యా! ఇంత వయసొచ్చిందే— టిక్కెట్ లేకుండా రైలెక్క కూడదని తెలీదా?"

"టిక్కెట్ కొన్నానండి. కాని నా పక్కనుండే అతను టిక్కెట్ కొనటం మర్చిపోయానని బాధపడుతూ వుంటే అతనికి అమ్మేశాను."

గాయాల కురంగేశ్వరరావు. గుంటూరు.

"నాకు బేరాలాడటం చాతకాదు. నా దగ్గర అయిదురూపాయ లున్నాయి. అవి తీసుకొని అయిదుకిలోలు యిప్పించండి. కోపీ నాలుగై నా సరే." అది పాధేయతే కానిఅజ్ఞగా ధ్వనించింది.

షాహుకారు అతనివైపు అసహ్యంగా, హేళనగా చూశాడో అరక్షణం. తర్వాత పక్కనున్న గుమాస్తాతో వ్యాపార విషయాలు మాట్లాడ సాగాడు.

పురుషోత్తమరావు కానేపు అలాగే నిల్చున్నాడు. ప్రస్తుతం. తనకి హోదా దర్జా లేవి లేవని అయనకు తెల్సు. అయినా అవన్నీపోతున్నట్టే ప్రతి నిమిషం బాధపడ్డాడు.

"ఏమంటారు?" చివరికి చిరాకెత్తి అడిగాడు

"పో పోవయ్యా. మాదగ్గర బేరాలు లేవు. మాట వొక్కటే. వెళ్ళు వెళ్లు."

చెంపమీద కొట్టినట్లయింది పురుషోత్తమరావుకు. కోపం వచ్చింది. బాధకలిగింది. అసహ్యంవేసింది. సిగ్గు ముంచుకొచ్చింది.

అన్నిటినీ అణచుకొని బయటికి నడిచాడు. రిక్షావాడు ఇంకా అక్కడే వున్నాడు. అయన్ని చూసి "ఎక్కండి బాబూ" అన్నాడు. రిక్షాఎక్కి కూర్చున్నాడు అనాలోచితంగానే.

"ఇంటికే ఎళ్లమంటారా బాబూ?"

ఇంటికి! బియ్యం లేకుండా యింటికెళ్ళితను ఏం చెయ్యటం? ఆకలి శివమెత్తి సివంగిలా అందరిలోను గర్జిస్తుంటే చూస్తూ కూర్చోడం? తనా బాధను. అవమానాన్ని భరించలేడు. చిట్టిబాబు. దీనమైన మొహాన్ని చూడలేడు. అంతా మర్చి పోవాలి...మర్చిపోవాలి...

"కాదు పాంబయ్య దుకాణం వైపుపోనియ్" రిక్షా అతను నవ్వుకొన్నాడు. పాంబయ్య దుకాణం అంటే బాలామందికి తెల్సు. రిక్షా వాళ్ళకు అది అతి ప్రసిద్ధమైన క్షేత్రం!

మువ్వలు గలగల లాడించుకుంటూ రిక్షా పాంబయ్య దుకాణంవైపు పరుగెత్తింది.

• • •

నిర్భాగ్యుడి ఆశలా తెల్లవారింది. తిండిలేక రాత్రిని గడిపిన దీనులు, "ఈ వేళయినా నో ముద్ద చిక్కకపోతుందా" అన్న ఆశతో ఊరిమీద పడ్డారు. విందు భోజనాలు అరగని అదృష్టవంతులు బద్ధకంగా నిద్రలేచి ఏ మందు తాగాలా?" అని ఆలోచిస్తున్నారు. ఆ రాత్రే పెళ్ళయిన నవదంపతులు "అప్పుడే తెల్లారిందే అని ఆశ్చర్యపోతూ లేచి తిరిగి రాత్రి కోసం ఎదురు చూస్తున్నారు!

అందరితోబాటు కమలమ్మ కూడా తెల్లవారింది. అంత వరకు మనసులోనే అణగివున్న ప్రశ్నలు పైకిలేచి పడగలు విప్పి నాట్యం చేయసాగాయి!

బియ్యం తీసుకు వస్తానని చెప్పి డబ్బు తీసుకు వెళ్ళిన భర్త అజాపజాలేదు. వస్తుందనుకొంటున్న డబ్బును పోస్టుమేన్ ఎంతకూ తీసుకు రావటంలేదు. "ఆకలి ఆకలి" అని అల్లాడి పోయిన పిల్లవాడు అలసి సొలసి కన్ను మూసుకున్నాడు. పరిస్థితులు తెలిసినా పద్మ అన్ని బాధలను మనసులోనే మూటకట్టుకొని కడుపులోనే కాళ్లు పెట్టుకొని పడుకొంది.

లేవటమే "అమ్మా ఆకలి" అంటూ లేచాడు చిట్టిబాబు. లేస్తుంటే కళ్ళు తిరుగుతున్నట్లనిపించింది పద్మకు.

పక్కింట్లో పెళ్ళి హడావుడి యింకా తగ్గలేదు. ఉండి వుండి బాజాలు మోగుతున్నాయి.

దేశంలో అశాంతిలా పెరిగి పెరిగి పైకివస్తున్నాడు సూర్యుడు. కొందరు విశృంఖలంగా సాగిస్తున్న దౌర్జన్య చర్యలా ఆకలి ఆ యింట్లో విజృంభించింది. అయిదు నిమిషాల కోమారు "అమ్మా ఆకలే" అని మూలుగుతున్న చిట్టిబాబుకు మంత్రిగారి హామీల్లా "నాన్నవస్తాడు బాబూ అని జవాబిస్తోంది కమలమ్మ.

తండ్రి వస్తున్నాడేమోనని పద్మ తలుపుతెరిచి వాకిట్లోకి చూచింది. ఎదురుగ్గా సైకిలుమీద యువకుడు! సిగరెట్టు పొగను వుంగరాలు వుంగరాలుగావొదులుతూ సుతారంగా చిరునవ్వునవ్వేడు. పద్మ తలుపును "ధఢీ" మని వేయబోయిఆగింది. తిరిగి అతని వేపు చూచింది. అతను జేబులో నుంచి పర్సుతీసి అందులోంచి పదిపదులు పైకి తీసి లెక్కపెట్టుకొంటున్నట్లు నటిస్తూ ఆమెవైపు క్రీగంట చూచాడు. "ఛీ ఛీ" అనుకొంటూ ఆమె తలుపు వేసుకొని లోపలికెళ్ళిపోయింది. అతను శీఘ్గా నవ్వుకున్నాడు.

పోస్టుమేన్ ఆవేళకమలమ్మను నిరాశచేశాడు. అమ్మటానిక్కూడా అర్థమైన వస్తువేమి కనిపించలేదు యింట్లో. మిగిలిందా యిల్లొక్కటే యిల్లు...యిల్లు... అమ్మితేనేం?

పొద్దు వాలబోయే సమయానికి పద్మ నాలుగు అరటిపండ్లు మరింకేవో కొద్ది ఫలహారం తీసుకొచ్చింది ఎక్కడినుంచో. కమలమ్మ కివ్వబోతే వద్దంది. తమ్ముడికి కొంత పెట్టి తను కొంత తిని మంచినీళ్లు తాగింది. అవురావురుమంటున్న ఆత్మారాముడు ఆ కొద్ది తిండితో సంతృప్తి చెందలేదు. పేదల రక్తాన్ని తాగటానికి అలవాటుపడ్డ పెట్టుబడిదారులా (మానవ మాంస రుచిమరిగిన పెద్దపులిలా అనుకొన్నా ఫర్వాలేదు) ఆకలి విజృంభించి పైశాచిక నృత్యం చేయ సాగింది.

తిరిగి సంధ్య... చీకటి...లైట్లు.. చీకటి!

పద్మ తలుపు తెరిచింది. సైకిలుమీద యువకుడు అక్కడే వున్నాడు. ఆమెను చూచి అందంగా నవ్వేడు. ఆమె ఈ తడవ "ఛీ" అని అసహ్యించుకో లేదు. ఆలోచించలేదు. నవ్వీ నవ్వనట్లు ఆమె నవ్వింది. అతను సైకిలు దిగి ఆశగా. ఆనందంగా ఆమెవైపు చూశాడు. ఏదో సౌంజ్ఞచేశాడు. ఆమె మెల్లగా తలుపు వేసింది. వాకిట్లోకి అడుగుపెట్టింది. అతని మొహంలో విజయగర్వం... ఆనందం! సైకిల్ నడిపించుకొంటూ ఆమె వెనుకనే అడుగు దూరంలో నడిచాడు.

ఆకలి అంతరాత్మను వోడించింది!

అవినీతి, నీతిని చూచి పక్కున నవ్వింది!!

"అమ్మా ఆకలే" తమ్ముడి దీనాక్రందన ఆమెకు విన్పిస్తూనే వుంది.

• • •

పాంబయ్య సారా దుకాణం - బియ్యమన్నీ బాకులోనే అమ్మి లక్షలార్జించిన వ్యాపారి మొహంలా ఆనందంగా కళకళలాడుతోంది. వచ్చేవారు - పోయేవారు...అంతా హడావుడి. వచ్చినవారు నవ్వుకొంటూ. కబుర్లు చెప్పుకొంటూ తాగి. తూలుకొంటూ వెళ్తున్నారు.

---


నాన్నా. నీవెక్కడ పుట్టావు?
బొంబాయిలో
అమ్మ ఎక్కడ పుట్టింది?
మద్రాసులో
నేనో?
హైద్రాబాద్‌లో
అరె! ఆశ్చర్యంగా వుందే. మన ముగ్గురం ఎట్లా కలుసుకొన్నాం?

యస్. లక్ష్మణరావు. హైద్రాబాద్.

---


వాయిదాల పద్ధతిపై ట్రాన్సిస్టరు

రూ 255/- విలువ గల "ఎ స్పార్ట్" 8 బ్యాండులు ఆల్ వరల్డ్ పోర్టబుల్



ట్రాన్సిస్టరు రూ 25/- నెలసరి వాయిదాల పద్ధతిపై పొందండి.

JAPAN AGENCIES (A J-77)
Post Box 1194, DELHI-16

నెలకు రూ 600/- సంపాదించండి



ప్రపంచ ప్రఖ్యాతి చెందిన రోమర్ వాచి లకు తీరిక వేళలలో ఆర్డర్లు బుక్ చేసి రూ 600/ నెలకు సంపాదించండి. ఉచిత వివరము లకు మరియు కాంపిల్ వాచీకి వ్రాయండి

TAJ Co. (WAJ-88)
P. Box 1383. DELHI-6

# అసలుకథా! ఆకలి కథా!?

ఈ హడావుడికి ఎడంగా ప్రత్యేకంగా వున్న వోగదిలో పడక కుర్చీలో మత్తుగా కళ్ళు మూసుకొని పడుకొని వున్నాడు పురుషోత్తమరావు. అది ఆయన గది. అందులో మరొకరికి స్థానం లేదు.

పురుషోత్తమరావు సాంబయ్యకు మహారాజ పోషకుడిలాంటివాడు. ఆయన వల్లే అతని వ్యాపారం పూవుపూచి. పిందెకాసి, కాయై, పండై, ప్రవర్ధిల్లింది. ఆయనకి ఇప్పటికీ అప్పి ప్రాడు సాంబయ్య దాన్ని ఎలా రాబట్టుకోవాలో కూడా అతనికి బాగా తెలుసు. మీరు "ఇంతవారు- అంతవారు" అని ఉబ్బిస్తే చాలు- తల తాకట్టు పెట్టైనా ఆయన డబ్బిస్తారని అతని నమ్మకం. ఆయనది రాజసం. అతనిది లౌక్యం.

సాంబయ్య బాగా తట్టి లేపటంతో కళ్ళు తెరిచాడు పురుషోత్తమరావు.

"తమకోసం ఎవరో వచ్చారు బాబూ."

"ఎవరూ?" తనకోసం అక్కడిదాకా ఎవరొచ్చారో అర్థం కాలేదాయనకు.

"మీ అబ్బాయికి ప్రమాదంగా వుందిట!"

అంతే! ఆయన మత్తు బొలాబలుకు వదిలింది. యిల్లు వదలిన రోజు జ్ఞాపకం వచ్చింది. చిట్టిబాబు... ఆకలి .. పద్మ ... క మ ల... రేషన్ షాపు... మనసంతా మసక మసకగానే పిడబు!

వాకిట్లోకి వచ్చాడు. వచ్చిన పెద్ద మనిషి విషయం చెప్పేడు. చిట్టిబాబు శోషవచ్చి పడిపోయాడు. పద్మ సాయంత్రం నుంచి పత్తాలేదు.

రిక్షా ఎక్కి యింటికి చేరాడు. "బాబూ..." అంటూ కొడుకును దగ్గిరికి తీసుకొన్నాడు.

"నాన్నా..." అంటూ నీరసంగా కళ్ళు తెరిచాడు చిట్టిబాబు.

"వచ్చాను బాబూ' అన్నాడు తండ్రి.

"బియ్యం తీసుకొస్తానని చెప్పి తేలేదేం నాన్నా? మర్చి పోయావా!"

ఏడుపు ముంచుకొచ్చింది పురుషోత్తమరావుకు. ఆస్తంతా హరించుకుపోయి. వట్టి చేతుల్తో మిగిలిన్నాడు కూడా ఆయన కంటివెంట నీటిబొట్టు రాలేదు. తండ్రీ తల్లి పోయిన్నాడు... చివరికి భార్య తన్నొదిలి వెళ్ళిన్నాడు కూడా... ఆయన మనసులో రోదించాడు కాని పైకి ఏడవలేదు - ఏడవ లేకపోయాడు: కాని ఇవాళ - అన్నం లేక శోషపోయిన చిట్టిబాబును చూచి - తను చేసిన పొరపాట్లను తల్చుకొని, తన అసమర్థతను ఏవగించుకొని వెక్కి వెక్కి ఏడ్చాడు.

"నేను నీచుణ్ణి బాబు. కన్నందుకు నీకు తిండి పెట్టలేని అసమర్థుడిని. చేసిన తప్పులకు చెంపలు వాయించుకొంటున్నాను. ఇంకెప్పుడు మిమ్మల్ని ఆకలితో బాధ పెటను బాబూ తాగి మిమ్మల్ని మర్చిపోను. మర్చిపోను బాబూ. గతాన్ని మర్చిపోయి. ఒళ్ళువంచి పనిచేస్తాను. మీ కోసం —" చిట్టిబాబును గుండెల్లో పొదువుకొని అర్భకుడిలా ఏడ్చాడాయన. ఆయన మాట్లాడే తీరులో తాగిన తూలుడు వుంది. కాని పెదవి దాటి వచ్చిన ప్రతి మాట హృదయం నుంచి వచ్చినవే!

ఆయన వాకిట్లోకి వచ్చాడు. చిట్టిబాబు తిరిగి మాతగా కళ్ళు మూసుకొన్నాడు.

పురుషోత్తమరావు గుండె ఇప్పుడు "భగ భగ" మండుతున్నది. తనను అన్యాయం చేసిన వాళ్ళు - తన ఆస్తిని కాజేసిన వాళ్ళు - తన డబ్బుతో సుఖాలని అనుభవించినవాళ్ళు అందరూ ఆయన కళ్ళముందు నిల్చారు. వాళ్ళల్లో వొక్కరు - వొక్కరు తన నిప్పుడు ఆదుకోగలరా? అకస్మాత్తుగా అయనకు కనకాంబరం గుర్తుకొచ్చాడు.

కనకాంబరం ఆ ఊళ్ళోకల్లా పెద్దవ్యాపారి. పురుషోత్తమరావు బాగా బ్రతికిన రోజుల్లో. ఆయనక్కావల్సిన సరుకునంతా అతనే సరఫరా చేసేవాడు. బిల్లు మాత్రం నెలనెలా వచ్చేది. డబ్బు చెల్లించేటప్పుడు- ధర ఎంత? వస్తువు లెంత. అన్న ఆలోచనే లేకుండా ఇచ్చేసేవాడాయన. అందువల్లే కనకాంబరం కొద్ది రోజుల్లోనే పెద్ద వ్యాపారయ్యాడు రెండు మేడలు, భార్యకు గలు ... తోలెడు సిరిసంపద!

పురుషోత్తమరావు ఆలోచిస్తూనే నడుస్తున్నాడు. ఆయన కాళ్ళు ఎటు లాక్కుపోతున్నాయో ఆయనకే తెలీదు. డబు ... బియ్యం ... సంపాదించాలి — సంపాదించాలి. విశ్చయం అదే. గమ్యం అదే. కాని, మార్గం ముందుగా ఆలోచించుకొనలేదు.

రెండు పందులు వొట్టి పుల్లిసరాకు కోసం పోట్లాడుకొంటున్నాయి. ఎవరో వేసిన తబకాన్ని ఆవురావురని తింటున్నాడో కుంటివాడు. బక్క చిక్కిన కుక్కపిల్ల కుంటివాడివంక ఆశగా చూస్తోంది.

పదిగంటలు దాటుతోంది. పెద్దబజారు వన్నె తరిగి కళాహీతంగా. సరుకుల్లేని రేషన్ షాపులా వుంది.

నడిచి ఎళ్తున్నారేం బాబూ! రిక్షా ఎక్కండి" పురుషోత్తమరావు ఆగి రిక్షావాడివైపు చూదాడు. గుర్తు పట్టేడు. మూడు రోజుల క్రితం ఎక్కింది తనరిక్షానే! అప్పటిగ్గాని తను యింతవరకు నడుస్తూ వున్నట్లు ఆయనకు గుర్తురాలేదు. గుర్తుకొచ్చాక హోదా దర్జా అన్నీ కలసి పైకి రాబోయాయి. కాని ఆయన వాటి పీకపట్టుకుని ఆపేడు.

"పర్వాలేదు లేవోయ్, ఇక్కడికే -"

రిక్షా అతను అంతటితో వదలలేదు. మూడు రోజుల క్రితం సాంబయ్య సారాదుకాణం దగ్గర దిగి. రూపాయి నోటును తనకిచ్చి. తను చిల్లరివ్వబోతే తీసుకోకుండా. హుందాగా లోపలికెళ్ళిన ఆయన్ను మర్చిపోయేమనిషి కాడతను.

"అదేంది బాబూ ఎక్కండి. డబ్బుల్లేకపోతే ఇయ్యనక్కర్లేదు-"

పురుషోత్తమరావుకి తల కొట్టేసినట్లయింది. మాట్లాడకుండా రిక్షా ఎక్కేడు. అది సందుల్లో పరుగెత్తుకెళ్ళి కనకాంబరం గోడౌన్ దగ్గరికెళ్ళింది.

"ఆపు" అన్నాడు పురుషోత్తమరావు. రిక్షా దిగి లోపలికెళ్ళాడు.

కనకాంబరం లేడక్కడ. కొడుకు కాబోలు వ్యాపారం చూస్తున్నాడు. బియ్యం బస్తాలు రిక్షాలు ఎక్కుతున్నాయి. లారీలు ఎక్కుతున్నాయి. లారీ అడుగువన బియ్యం బస్తాలు. పైన ఊల వలు బస్తాలు! నింపటమే ఆలస్యం లారీలు కదిలివెళ్తున్నాయి, రిక్షాలు గొందుల్లోకి పరుగెడుతున్నాయి.

కనకాంబరం కొడుకు ఎవరో సూటు వేసుకున్న పెద్దమనిషితో మాట్లాడుతున్నాడు. కాసేపటికి మాటలయ్యాక ఏదో బేరం కుదిరినట్లుంది. "ప్రస్తుతాని కిదుంచండి. మీమేలు మర్చిపోము. మీఋణం వుంచుకోము." అంటూ సూటుమనిషి జేబులో యిన్ని పదుల కాగితాలు కుక్కేడు కనకాంబరం కొడుకు. పురుషోత్తమరావు కంతా

1968 లో మీ అదృష్టము

మీరు ఒక పోస్టుకార్డు మీద ఏ పువ్వుం పేరైనా వ్రాసి మీ అడ్రసు తెలుపండి. మేము మీకు రాబోయే పన్నెండు నెలలలో జరగు ముఖ్యసంఘటనలు, అనగా వ్యాపారంలో లాభనష్టాలు సర్వీసులో ప్రమోషన్, ట్రాన్సుఫర్లు, పిల్లల జననం, వివాహం, ముఖ్య సలతోషాలు, మరియు చెడు నక్షత్రాలకు శాంతి



చేసుకొను విధానాలు రు. 1-25 లకే పంపెదము. పోస్టేజి అదనం. ఒక తఫా చూచిన తృప్తి చెందగలరు.

PT. DEV DUTT SHASTRI
Raj Jyotshi (A. J W.) P B. No. 86
JULLUNDUR CITY

అరగంటసేపు టీచరు క్లాసులో పాఠం చెప్పేడు.

టీ: ఎరా గోపీ! అర్థం అయిందా?

గోపీ: అయిందండి-

టీ: ఏం అర్థమయిందో చెప్పు!

గోపీ: మీరు చెప్పేది ఏమిటో ఎవరికీ అర్థం గాదనేది అర్థమయిందండి.

—యస్. యోగబ్రహ్మం, తిరుపతి.

అర్థమయింది బ్లాకు... లంచం... మామూలు! సూటుమనిషి కారులో ఎక్కి కదిలిపోయాడు!

"కనకాంబరంగారున్నారా బాబూ?"

"లేరు. మీరెవరు?"

"ఆయన్తో పనుంది నాకు. బియ్యం కావాలి."

"ఎన్ని కావాలో చెప్పండి. నేనిస్తాను. ధర మామూలే. తెల్సుగా

కనకాంబరం కొడుకు నవ్వేడు.

పురుషోత్తమరావుకి వెనుకటి అనుభవం జ్ఞాపకం వచ్చింది. హుందాగా రెండు బస్తాలకు ఆర్డరిచ్చాడు. రిక్షావాడు బస్తాలను రిక్షాలోకి చేర్చాడు.

"నా పేరు పురుషోత్తమరావు. మీనాన్నకు నేను బాగా తెల్సు. డబ్బు మళ్ళీ వచ్చి ఇస్తానన్నానని చెప్పు ఆయన్తో." అంటూ రిక్షా ఎక్కి "పోనియ్" అన్నాడు పురుషోత్తమరావు. రిక్షా వేగంగా కదిలింది.

కనకాంబరం కొడుక్కి ఆయన పేరు వినగానే మతిపోయింది. ఆయన దర్పవంతుండా వెళ్లడంతో తలే ఎగిరిపోయినట్లనిపించింది. తేరుకొనే సరికి రిక్షా చాలాదూరం వెళ్ళిపోయింది. ఫోను ఎత్తి హడావిడిగా పోలీస్ స్టేషన్‌కు "డయల్" చేశాడు.

• • •

నలిగిపోయిన బట్టలు. రేగిపోయిన జుట్టు. పలినపడిన మొహం... పద్మను చూడగానే అనుమానమేసింది కమలమ్మకి. పదిరూపాయల నోట్లు బయటికితీసి. తనకివ్వబోవటంతో ఆమెకంతా అర్థమయింది.

చిట్టిబాబు పెదిమలు ఆకలికి భయంగా వణుకుతున్నాయి. పద్మ పెదిమలు అవమానంతో, అసహ్యంతో. సిగ్గుతో వణుకుతున్నాయి.

"ఎక్కడిదే ఈ డబ్బు? ఏమిటే ఆ వేషం?"

పద్మ మాట్లాడలేదు. తల వంచుకొంది!

"నన్ను చంపి చేయకపోయావుటే ఈ పని? నేను చచ్చిపోయాననుకునే ఈ పని చేశావా?" తల్లి తీరని వేదనతో ఆక్రోశించింది.

ఇంట్లోకి అడుగుపెట్టగానే భార్య మాటలు విన్నాడు పురుషోత్తమరావు. కూతుర్ని చూశాడు. పరిస్థితి అంతా అర్థమయింది. ఆయనకు కోపం వచ్చింది. బాధకలిగింది. కూతురంటే అసహ్యమేసింది.

"ఎక్కడివండీ ఈ బియ్యం?" రిక్షావాడు లోపల పెట్టిన బస్తాలుచూసి అంది కమలమ్మ.

---

మీ బావ ఎంత వరకు చదువుకొన్నాడోయ్?

మా అక్క పెళ్ళయ్యేవరకండి.

కొడుకుల సత్యనారాయణ, అనింకోట,

---

ఏమని చెప్పగలడాయన? అసలా ప్రశ్న అడగటమే ఇష్టంలేదాయనకు. ఇంకొకప్పుడైతే "ఊ" అన్న ఒక్క పదంతో తన అయిష్టాన్ని వ్యక్తపరిచేవాడు. కాని ఇప్పుడు "అన్నం వండుత్వరగా" అని తప్పించుకొన్నాడు.

పోస్టు మనిషి పిలిచి ఆయనకు టెలిగ్రామ్ అందించిపోయాడు

చిట్టిబాబు నీరసంగా కళ్ళు తెర్చేడు. పెదవి విప్పి ఏదో అనబోయాడు (ఆకలి అనే అయి వుంటుంది) కాని నీరసం క్రూరంగా అతన్ని పట్టి ఆపింది. కమలమ్మ కొడుకు నోట్లో కాసిని నీళ్ళు పోసింది.

బియ్యం తీసుకొని వంట చేయటానికి లోపల కెళ్ళింది పద్మ.

విదేశీ వస్తువులు స్మగ్లింగ్ చేసే వ్యాపారంలో విద్యాపతి పోలీసులకు దొరికిపోయాడు. శ్రేయోభిలాషి ఇచ్చిన టెలిగ్రాంను పిచ్చిగా చూస్తూ నిల్చున్నాడు పురుషోత్తమరావు.

కూతురు... కొడుకు... తను!

కూతురు వ్యభిచారి! కొడుకు స్మగ్లర్! తను దోపిడీదారు!

అకస్మాత్తుగా ఆయనకి సూటుమనిషి గుర్తుకొచ్చాడు. కనకాంబరం కొడుకు కళ్ళముందు కదిలించాడు. లారీలు...బియ్యం... బ్లాకు... లంచం...!

ఏది నీతి. ఏది అవినీతి? ఏది న్యాయం ఏది అన్యాయం? నీతికి అవినీతికి; న్యాయానికి అన్యాయానికి ప్రమాణం ఏమిటి?

ఆయనకి పద్మమీద జాలికలిగింది. కొడుకు అవస్థను తట్టుకొని నిలబడలేడు. తన అసమర్థతకు తానే సానుభూతి పడ్డాడు!

"అ...మ్మ...నా... న్నా..." అన్నాడు తడబడుతున్న పెదిమలతో చిట్టిబాబు.

పురుషోత్తమరావు కొడుకు దగ్గరకు వెళ్లి వచ్చాను చిట్టీ బియ్యంతీసుకొచ్చాను అన్నం తిందాం అందరం. అన్నాడు కొడుకును దగ్గరకు తీసుకొని.

"అ...న్నం... అ...న్నం..." చిట్టిబాబు హీనస్వరముతో గొణిగేడు అతని కంటివెంట నీళ్ళు కారేయి.

వంటింటిలో బియ్యం పొయ్యిమీద పెట్టి వచ్చింది పద్మ

వాకిలి తలుపు తీసుకొని పోలీసులు వచ్చారు. వారి వెనుకే కనకాంబరం కొడుకు.

"ఆయనేనండి బియ్యం దొంగతనం చేసింది.

పురుషోత్తమరావు ఆశ్చర్యపోలేదు. ఆయన కళ్ళముందు న్యాయదండం... తులాదండం... మెదిలింది!

వ్యభిచారం! స్మగ్లింగ్! దొంగతనం! దోపిడీ! త్రాసులో ఒక వైపు!

బ్లాక్ మార్కెట్! లంచం... మరోవైపు!

ఆకలికి తలవంచి వంగిపోయింది మొదటి వేపు

స్వార్థం పెరిగి లాభం బలిసి, పైకెగిరింది. రెండోవేపు!

"నా...న్నా..." అని కొడుకును ముద్దు పెట్టుకుని లేచాడు పురుషోత్తమరావు. ఆకలి కొడుకును దహించి వేసింది. మృత్యువు అతన్ని కబళించటానికి సిద్ధంగా వుంది.

"నా...న్నా... ఆకలి ..పో...యిం...ది" అన్నాడు తలవేలవేసి చిట్టిబాబు.

పురుషోత్తమరావు కొడుకును చివరిసారిగా చూసి ముందుకు నడిచాడు

ఇటు చనిపోయిన కొడుకు, అటు చెడిపోయిన కూతురు... మరొవైపు పోలీసుల మధ్య కెళ్తున్న భర్త... ఎవర్నిచూసి ఏడవాలో తెలియక భూదేవి బ్రద్దలయింది "భోరుభోరు" మని ఏడ్చింది కమలమ్మ

వంటింట్లో అన్నం వుడుకుపట్టి. పొంగిపోయి నిప్పును. ఆర్పేసింది!

పద్మ సంపాదించిన పదులనోట్లు. గాలికి రెపరెపలాడుతు పారిపోవడానికి ప్రయత్నిస్తున్నాయి!

పోలీసులమధ్య నడుస్తున్న పురుషోత్తమరావు కళ్ళముందు న్యాయపు త్రాసు తిరిగికనిపించింది. త్రాసుకు రెండు పళ్ళాలు!

బరువై వంగిన పళ్లెంలో, ఆకలి విస్తరించుకొని కూర్చొని దీనంగా ఏడుస్తోంది.

పైకిలేచిన పళ్లెంలో, స్వార్థం ఠీవిగా కూర్చొని. వంగిన పళ్ళాన్నిచూసి వికృతంగా నవ్వుతోంది!!!

●

